Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju Volume : 6 issue: 282 Price : 3/- Pages : 4 Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు సంపుటి : 6 సంచిక :282 ఆదివారం 12 అక్టోబర్ 2025 వెల : 3 పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774



## మహిళలకే తొలి ప్రాధాన్యత


- సమాజంలో మార్పు.. మహిళల ద్వారానే సాధ్యం: పవన్
- 'నా పైన పుస్తక ప్రభావం ఎంతో ఉంది.. పుస్తక పఠనం ద్వారా ఎన్నో నేర్చుకున్నాను
- నేను మారిపోయాను అని కమ్యూనిస్టులు అంటున్నారు... కానీ నేను ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటాను
- లక్ష్మీముట్టేస్ పూరి రాసిన సూర్యుడిని కబళించింది అంటే.. ఎంతో శక్తి వంతులు అని అర్థం.
- ఓజీ అంటే ఏమిటి అని ఎలా చూశారో.. పుస్తకం టైటిల్ కూడా ఉత్సకతను రేకెత్తించేలా ఉంది

# అన్ని మున్సిపాల్టీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

- వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో ఏర్పాటు
- ఇది చూస్తుంటూ.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తుంది
- ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం
- మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారు
- ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నాం
- ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశాం
- ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుంది.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటూ.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తుందని ఆయన పేర్కొన్నారు. శనివారం నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను వర్చువల్ విధానం ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీలలో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని - మిగతా3లో



## 'నేనెప్పుడూ అలా అనలేదు'


మీడియాపై డీకే శివకుమార్ సీరియస్

నేను ముఖ్యమంత్రిని అయ్యే సమయం దగ్గరపడుతోంది అని నేను ఎక్కడా అనలేదు

కొంత మంది నేను సీఎం కావాలి అంటూ నినాదాలు చేస్తూ హడావిడి చేస్తున్నారు

కానీ, నా తలరాత ఏంటో నాకు తెలుసు. నాకేం తొందరలేదు

## వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు



- రైతుల శ్రేయస్సు కోసం లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చాం
- రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదు
- 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంది
- రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం!



- గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నాం
- రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యం
- మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తాం.. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు"

## బాణసంచా తయారీలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందనచ అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ రమణ



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008 కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు - మిగతా3లో



## అరట్టై వాడండి..

- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్
- వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా
- వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది?
- కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి.. వాటిని ఉపయోగించొచ్చు!

# విశాఖకు మహర్దశ!

- క్యూకడుతున్న ఐటీ కంపెనీలు
- విశాఖపట్నం త్వరలో ఐటీ, డేటా సెంటర్ల హబ్‌గా మారనుంది.
- రూ.1500 కోట్ల పెట్టుబడితో సిఫీ నిర్మించే ఐటీ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అక్టోబర్ 12న ప్రారంభం కానున్నాయి
- మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాల సృష్టితో విశాఖ భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా రూపుదిద్దుకుంటుంది.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్,అమరావతి**

విశాఖపట్నానికి మహర్దశ పట్టనుంది. ఐటీ కంపెనీలు ఒక దాని వెంట మరొకటి క్యూ కడుతుండటంతో త్వరలోనే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. అతి కొద్ది కాలంలోనే విశాఖ డేటా సెంటర్ల హబ్‌గా రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12న విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(%జూా%)కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా మంత్రి నారా లోకేష్ నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ - మిగతా3లో

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా
### రైతులతో అధికారుల సమావేశం



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్,అక్టోబర్ 11:**
శాంతిపురం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులు, అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో ప్రస్తుతం ప్రకృతి సేద్యం చేస్తున్న 386 మంది రైతుల సంఖ్యను వచ్చే నెలలో రెండింతలు పెంచాలని నిర్ణయించారు. సమావేశంలో మాట్లాడిన రైతులు, ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయం, అవగాహన కార్యక్రమాలు గ్రామ స్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేసే ప్రకృతి సేద్యాన్ని విస్తరించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రైతుల సూచనలకు స్పందించిన అధికారులు, ప్రకృతి సేద్యం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగేలా పలు శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు హరినాథ్ రెడ్డి, చంద్రకళ, డిపిఎం అమృతవల్లి, ఎపిఎం శ్రీనివాసులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెరిగి, భూసారవంతత కాపాడబడుతుందని పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా శాంతిపురం మండలంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి కొత్త దిశ లభించిందని అందరూ అభిప్రాయపడ్డారు.

## వీధి దీపాల మరమ్మతుకు ప్రత్యేక చర్యలు
## బూత్ ఇంచార్జీ గని



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 11:**
వీధి దీపాల మరమ్మతులకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు స్థానిక నాయకులు, వార్డు బూత్ ఇంచార్జీ గని తెలిపారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో స్థానిక నాయకులు, వార్డు బూత్ ఇంచార్జీ గని పర్యటించి వీధి దీపాలు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా గని మాట్లాడుతూ.. వార్డులో వీధి దీపాలు వెలగకపోతే ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటారని ముందస్తు చర్యలో భాగంగా వార్డులో దీపాలు మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో రాత్రి సమయాలలో అవసరాల నిమిత్తం ప్రజలు బయటికి వస్తే విద్యుత్ దీపాలు వెలగక పోతే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీధి దీపాలు మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు.

## పెనుమూరు మండలంలో
## వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్11:**
పెనుమూరు మండలంలోని కలిగిరి కొండపై వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి ఏటా పెరటాసి నెలలో ఐదు శనివారాలు ప్రత్యేకపూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. అందులో భాగంగా ఈ నాలుగవ శనివారంతో పూజలు జరి గాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు కొండపైకి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయమే స్వామి వారిని సుప్రభాతసేవలో మేల్కొలిపి వివిధ కళా ప్రదర్శనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ప్రాంగణం "గోవిందనామస్మరణ"తో మారుమోగింది. ప్రధాన అర్చకులు వాసుదేవాచార్యులు, ఆలయ ఇన్‌చార్జ్ దిలీప్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కలిగిరి కొండపై అలయంకి భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది.

## రాష్ట్ర హెూంమంత్రి వంగళపూడి అనితకు ఘన సన్మానం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
చిత్తూరుజిల్లా మహిళా టీడీపీ అధ్యక్షురాలు కర్జాల అరుణ రాష్ట్ర హెూంమంత్రి వంగళపూడి అనితని ఘనంగా సన్మానించారు. వెదురుకుప్పం మండలం దేవాలంపేటలో నూతనంగా ప్రతిష్ఠించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వచ్చిన సందర్భంగా ఈ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, స్థానిక ఎమ్మెల్యే థామస్,తో పాటు మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని హెూంమంత్రి అనిత గారికి హారతులు అర్పించారు. కార్యక్రమం ఉత్సాహంగా, ఘనంగా జరిగింది.

## రాష్ట్ర హెూం శాఖ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు



**ఎస్ఆర్‌పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్11:**
రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత వెదురు కుప్పం మండలం దేవలంపేట అంబేద్కర్ విగ్రహ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి అగ్ని ప్రమాద ఘటన పై స్పందించి మాట్లాడారు అనంతరం హెూం శాఖ మంత్రి అనిత ను యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ కార్వేటినగరం, టిడిపి యువ నాయకులు మురళి రాజు వెదురు కుప్పం మండలం మాజీ ఎంపీటీసీ మాజీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి టిడిపి యువ నాయకుడు హరీష్ యాదవ్ సోక్రటీస్ స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించి సత్కరించారు.

# దళితుల ఆరాధ్యదైవంతో రాజకీయ చేయడం సరికాదు
## హెూం మంత్రి వంగలపూడి అనిత

### దళితులను రాజకీయ లబ్ధికి వాడుకునే వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి
### హెూం మంత్రి వంగలపూడి అనిత



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
తన రాజకీయ లబ్ధి కోసం దళితులను వాడుకునే వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని హెూం మంత్రి అనిత ఆరోపించారు. శనివారం వెదురు కుప్పం మండలం దేవళంపేట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించింది వైసీపీ వాళ్లేనని ఆ వైసిపి వారికి తాడేపల్లి ప్యాలస్ నుండి సూచనలు వచ్చాయని అంబేద్కర్ విగ్రహం పై రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం సేవలందించిన వ్యక్తి వయసులో పెద్ద వారై నా బుద్ధి పెరగలేదని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే మేమంతా పదవులు అనుభవిస్తున్నామని అన్నారు. ఆయన లేకపోతే మేమంతా లేమని పేర్కొన్నారు అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ.. లిక్కర్ మంత్రి నారాయణస్వామి దళితుల మధ్య చిచ్చు పెట్టడం అలవాటైపోయింది గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎస్ఆర్ పురం లో పరిశ్రమలు ఏర్పాటుకు పనులు వేగవంతం జరుగుతుంటే ఇది ఓర్వలేక నారాయణస్వామి అక్కడున్న దళితులను రెచ్చగొట్టడం పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవాలని అక్కడవారిని రెచ్చగొట్టే పనులు చేస్తున్నాడు ఇలాంటి పనులు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్తాం నువ్వు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇక ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.అంతకు ముందుగా హెూం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు, ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ శ్రీ పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ , చూడ చైర్మన్ కటారి హేమలత కు దుశాలువతో సన్మానించి పూలమాల తో సత్కరించి తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, వెదురుకుప్పంమాజీ మండల అధ్యక్షులు మోహన్ మురళి యువ నాయకుడు హరీష్ యాదవ్ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, టిడిపి యువ నాయకుడు హరీష్ యాదవ్ సోక్రటీస్ స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, గంగాధర్ నెల్లూరు టిడిపి మహిళా నాయకురాలు లోకమ్మ,రాజశేఖర్ నాయుడు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగేశ్వరరాజు ,ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షులు జయశంకర్ నాయుడు, జీడి నెల్లూరు మండల అధ్యక్షులు స్వామి దాస్, చంగల్రాయ యాదవ్, పెనుమూరు మండల అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డప్ప, ఏఎంసీ చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, ఎస్ ఆర్ పురం మండల టిడిపి యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి జీవన్ రెడ్డి,జనసేన చందు, దశ రాజు లోకేష్ సురేష్ ఉదయ్ గజేంద్ర కార్వేటినగరం జనసేన మండలాధ్యక్షుడు శోభన్ బాబు జనసేన యువ నాయకుడు రాఘవ,మధు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
సమకాలిన రాజకీయాలకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదర్శప్రా యుడని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్య దర్శి పెద్దిరెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 75వ జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్లో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీరామ్, భరత్ వరుణ్, పవన్ రాయల్,హరీష్ రాయల్, కళ్యాణ్ భరత్,రాంకీ, మంజునాథ, నున్న భాస్కర,ల ఆధ్వర్యంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రసంగిస్తూ పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడుగు పెట్టినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. సిమెంట్ రోడ్లు గ్రామ గ్రామానికి రహదారులు పేదలకు పక్కా గృహాలు మంచినీటి సమస్య తీర్చే గా అనేక చర్యలు చేసినట్లు ఆయన వివరించారు. అక్రమంగా మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో ఇరికించారని అయితే ఇటీవల మొలకలచెరువులో నకిలీ మద్యం తయారు చేసే కేంద్రాన్ని పట్టుకోవడం అందరికీ తెలుసు అన్నారు ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే నకిలీ మద్యం తయారు చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యవహరించడం పట్ల సర్వత్ర నిరసనలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నకిలీ మద్యం తయారీదారుల నుంచి ముడుపులు తీసుకున్నట్లుగా అందరిలో అనుమానం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లో ఇందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అంజిబాబు, రుక్మిణమ్మ, జంగాలపల్లి రమణ, కొత్తకోట షఫీ, మిద్దింటి శంకరనారాయణ,నరసింహులు యాదవ్, బ్యాంకు రెడ్డప్ప, వెంకటరెడ్డి శ్రీరాములు, అల్తాఫ్ కృష్ణారెడ్డి సుబ్రమణ్యం రాజు పుంగనూరు నియోజకవర్గ ఎస్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు అనుప్రియ యశోద మండలంలోని వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షా శిబిరానికి విశేష స్పందన...



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
వీకోట దుర్గా నగర్ కే ఆర్ఎస్ గ్రీన్ సిటీలో ఉండు అమ్మ ఆక్స్ కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం నుండి కళావతి దశరథ రెడ్డి గార్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరం నందు ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కమిటీ సభ్యులు మొట్టమొదటిసారిగా ప్రారంభించిన కంటి పరీక్ష శిబిరంతో ఈ మహెూన్నత కార్యక్రమాన్ని చేసినామని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మాకు ఎంతో బాధ్యతగాను, సంతోషంగానూ ఉందని తెలియజేసినారు.ఈ శిబిరం నుండి దాదాపు 210 మందికి అద్దాలను కళావతి దశరథ రెడ్డి గార్ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ పరీక్షలలో "కాట్రాక్ట్ సర్జరీ"కి సెలెక్ట్ అయిన వారిని అందుబాటులో గల హాస్పిటల్లో అనుసంధానం ద్వారా సర్జరీ చేయించడం జరుగుతుందని, భవిష్యత్తు లో మరెన్నో కార్యక్రమాలు కూడా కళావతి దశరథ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవలు అందిస్తామని నిర్వాహకులు తెలియజేసినారు.

చదవండి..చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక

## ఉపాధి శ్రామికుల ఈ కేవైసీ 100% పూర్తి చేయాలి




**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్11:**
ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ఉపాధి శ్రామికుల ఈ కేవైసీ 100 శాతం పూర్తి చేయాలని. ఉపాధి హామీ పథకం జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లికార్జున అన్నారు చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మతుకు వారి పల్లి పంచాయతీ వడ్డిపల్లి లో శనివారం ఈ కేవైసీ ప్రక్రియను అడిషనల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ మాట్లాడుతూ ఈ కేవైసీ సకాలంలో పూర్తి చేయాలని ఈ కేవైసీతో శ్రామికులకు పూర్తిస్థాయిలో పనులు కలుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ మండలంలో ఈ కేవైసీ ప్రక్రియపై ఏపీఓ సౌభాగ్యవతితో చర్చించారు. మండలంలో తక్కువ ప్రోగ్రెస్ ఉన్న ఎల్లంకి వారిపల్లి, రాయవారిపల్లి. మంగళంపేట పంచాయ తీల ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరుపై ఆరా తీశారు. ఈ కేవైసీ 90% పూర్తి చేయని వారిపై శాఖ పరమైన చర్యలకు సిఫార్సు చేస్తామని. అడిషనల్ పిడి అన్నారు. అడిషనల్ పిడి వెంట టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి రెడ్డి ఉన్నారు.

## కలెక్టరేట్ దగ్గర ధర్నా విజయవంతం చేయండి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
అన్నమయ్యజిల్లా పీలేరు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని నిరసిస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పి స్ అన్నమయ్య జిల్లా ఇన్చార్జి కోట దానియల్ మాదిగ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోట దానియేలు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.ఆర్ గవాయ్ పై దేశ అత్యున్నత న్యాయస్థానంలోనే దాడి జరగటాని నిరసిస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద చంద్రయ్య, వెలుగు రమేష్, ఎంఆర్‌పిఎస్ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్, కో ఇన్ఛార్జ్ ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకటరమణ, సీనియర్ నాయకులు సంగీతం రవీశ్వర, కృష్ణయ్య, రాచపల్లి వెంకటరమణ గండికోట రెడ్డి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన ఆర్టీసీ డిఎం అల్తాఫ్

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్11:**



పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ అల్తాఫ్ భాషా శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. చిత్తూరు 2 డిపో నుంచి పలమనేరుకు బదిలీపై వచ్చిన ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా డిపోకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మున్సిపాలిటీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ. 90 వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలని తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

అయితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానేప్పుడు చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలి వచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తాను పని చేస్తున్నానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు.

ఈ సందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు.

**ఎంపీ వేమిరెడ్డి కామెంట్స్...**

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌కి రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. మంత్రి నారాయణ ఎంతో చొరవతో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ని తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు దుకాణాలకి యజమానులు కావడం తమకు సంతోషం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజారులో వినియోగదారులకి ఏ వస్తువు కావాలన్నా ఇక్కడ లభ్యమయ్యే అవకాశాన్ని కల్పించారు. సోలార్ పవర్‌తో పని చేసే దీపాలు, సీసీ కెమెరాలు, రూఫ్ సిట్టింగ్‌తోపాటు వైఫైను ఏర్పాటు చేశారు.

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా

## కర్మ రిటర్న్స్



**తిరుపతి :** కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమంలోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడి రోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారటగతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డసుడిగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజమేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉండదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీవర్గాలు.

# లీడర్లు సరే... కేడర్ సంగతేంటీ



**విజయవాడ :** ఇటీవలి రోజులలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు టీడీపీ , జనసేన పార్టీల మధ్య సంబంధాలపై చర్చనీయాంసంగా మారాయి. ముఖ్యంగా అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీశాయి. ఈ సంఘటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, సోషల్ మీడియాలో దూషణలకు దిగడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు పైస్థాయిలో అంతగా ప్రభావం చూపలేదని చెప్పాలి.అయితే అగ్రనేతల స్థాయిలో మాత్రం సమన్వయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి దాదాపు నలభై నిమిషాలు సమావేశం కావడం, చర్చలు జరపడం రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపించింది. దీంతో తాత్కాలికంగా ఉన్న ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపించాయి. పై స్థాయిలో ఇద్దరు నాయకులు పరస్పర గౌరవం, అవగాహనతో ముందుకు సాగుతున్నారు.విజయవాడ లో జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పాల్గొని ఒకే వేదికపై కనిపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయన సారథ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పడం కూడా రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరిచింది. దీని ద్వారా అగ్ర నాయకుల మధ్య పెద్ద విభేదాలు లేవని స్పష్టమవుతోంది.అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచిన టీడీపీ నాయకులు, దానికి వ్యతిరేకంగా స్పందించిన జనసేన నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. చిరంజీవి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పు అంటున్న జనసేన నాయకులు ఎక్కువగా ఉన్నారు. ఈ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే నష్టం క్షేత్రస్థాయి నాయకులకే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక రాబోయే ఎన్నికల దృష్ట్యా రెండు పార్టీలూ తమ బలం పెంపుపై దృష్టి సారిస్తున్నాయి. జనసేన పార్టీ నూతన నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నంలో ఉండగా, టీడీపీ మాత్రం ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయాలని చూస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ అంతర్గత విభేదాలు కొంతమంది స్థానిక నాయకులకు ఇబ్బందులు తెచ్చే అవకాశం ఉంది. అగ్ర నాయకులు పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్న సమయంలో, క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే పార్టీ బలహీనపడడమే కాకుండా, వారి రాజకీయ భవిష్యత్తుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

## మహిళలకే తొలి ప్రాధాన్యత..

విజయవాడ

నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తక ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నా పైన పుస్తక ప్రభావం ఎంతో ఉంది.. పుస్తక పఠనం ద్వారా ఎన్నో నేర్చుకున్నాను. నేను మారి పోయాను అని కమ్యూనిస్టులు అంటున్నారు... కానీ నేను ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటాను. కమ్యూనిస్టు చరిత్ర, భారతీయ చరిత్ర, విశ్వదర్శనం వంటి పుస్తకాలు ఒకే సమయంలో నేను చదివాను. నేను అన్ని అంశాలపై లోతుగా పరిశీలన చేస్తాను.. మంచి పుస్తకాల కోసం తపన పడతాను. ఒక్కో పుస్తకంలో రాసే జీవితం.. వాటిలో అంశాలు మనల్ని ప్రభావితం చేస్తాయి. లక్ష్మీముట్టేస్ పూరి రాసిన సూర్యుడిని కబళించింది అంటే.. ఎంతో శక్తి వంతులు అని అర్థం. హనుమంతుడే సూర్యుడిని కబళించేందుకు వెళ్లారు.. సాధించాలి అనుకుంటే.. సూర్యుడిని కూడా మింగేయగలవని అర్థం' అని చెప్పుకొచ్చారు. మామూలుగా మిస్టర్ అండ్ మిసెస్ అంటు న్నాం.. కానీ మన భారత సంస్కృతి ప్రకారం మహిళలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఓజీ అంటే ఏమిటి అని ఎలా చూశారో.. పుస్తకం టైటిల్ కూడా ఉత్సకతను రేకెత్తించేలా ఉందన్నారు. ఐఎఫ్ఎస్ చదువుకున్న లక్ష్మీ నుంచి ఇలాంటి పుస్తకం రావడం ఆశ్చర్యం కలిగించిందని తెలిపారు. స్వాంతంత్ర్య సంగ్రామ సమయంలో దీరోదాత్త వనిత మాలతి పోరాటాన్నిఈ పుస్తకంలో ప్రస్తావించారన్నారు. మనం పూజించేది దుర్గాదేవిని.. ప్రతి మహిళను తాను అలా దుర్గాదేవిగా చూస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు.

**తల్లి, వదిన దగ్గర ఎన్నో నేర్చుకున్నా...**

లలితా త్రిపుర సుందరీ దేవిని ప్రార్థిస్తే.. మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. మన దేశంలో, మన సంస్కృతిలో అత్యున్నత గౌరవం స్త్రీకే ఇస్తామని చెప్పుకొచ్చారు. తాను జనసేన పెట్టినప్పుడు ఝాన్సీ వీర మహిళ అని మహిళా విభాగానికి పెట్టాలని నిర్ణయించానని తెలిపారు. సమాజంలో బలమైన మార్పు రావాలంటే మహిళల ద్వారానే సాధ్యం.. అందుకే వీర మహిళ విభాగం అని పెట్టానని వెల్లడించారు. 'నేడు మా అమ్మకు బాగోలేదు.. బెడ్ రెస్ట్‌లో ఉన్నారు. మాకు మా అమ్మ ఎంత అండగా నిలబడిందో మాకు తెలుసు. నాన్న బదిలీలు కారణంగా అనేక ప్రాంతాలకు వెళ్లినా.. కొత్త ప్రదేశంలో మా అమ్మ మాకు అనేక అంశాలు చెప్పేది. ఎవరికీ భయపడకు.. నిలబడు.. పది దెబ్బలు తిన్నా.. ఎదురు తిరిగి ఒక్క దెబ్బ కొట్టు అని మా అమ్మ చెప్పిన మాట ఇది. సగటు భారతీయ మహిళల ఆలోచనలు ఎప్పుడూ ఇలానే ఉంటాయి. అటువంటి తల్లి, మా వదిన దగ్గర నేను పెరిగి ఎన్నో నేర్చుకున్నాను' అంటూ గుర్తుచేసుకున్నారు.

పుస్తక పఠనం ద్వారా...

మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ అంటే.. ఉదాహరణ ఈ పుస్తకం రాసిన లక్ష్మీ అని వెల్లడించారు. ఈ పుస్తకం కూడా ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుందనే నమ్మకం ఉందన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరింప చేయడం గౌరవమని భావించినట్లు తెలిపారు. మంత్రి సత్య కుమార్‌కు తెలుగు భాష, సాహిత్యంపై మంచి పట్టు ఉందని ఈరోజే తెలుసుకున్నానని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అందుబాటులోకి వచ్చినా.. పుస్తక పఠనం ద్వారా మరింత విజ్ఞానం వస్తుందనేది నిజమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## విశాఖకు మహర్దశ..!



-మొదటిపేజీ తరువాయి

ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనుంది.

వెయ్యి మందికి ఉద్యోగాలు..

ఈ డేటా సెంటర్లలో వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్ గా పనిచేస్తుంది.

## బాణసంచా తయారీలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి



-మొదటిపేజీ తరువాయి

ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షిత దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు మరియు మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించ కూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా, బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు మరియు తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లైసెన్స్ పొందిన తయారీదారులు అందరూ మార్గదర్శకాలను పాటించాలని, తద్వారా సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పరచి, ప్రజా భద్రతకు భరోసా ఇవ్వాలన్నారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డైరెక్టర్ జనరల్ పీవీ రమణ తెలియజేశారు.

## పలమనేర్ మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయి అవార్డు

### హర్షం వ్యక్తంచేసిన మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్11:**
పలమనేరు మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛత అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణరెడ్డితో పాటు సిబ్బందిని అభినందించి సన్మానించిన పలమనేరు శాసన సభ్యులు .ఎన్.అమరనాథ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలు అధికారుల పరస్పర భాగస్వామ్యంతోనే ఈ అవార్డు దక్కిందని దీంతో మనందరిపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో జాతీయస్థాయిలో అవార్డును దక్కించుకునేలా అందరూ కలిసికట్టుగా పనిచేసి పారిశుధ్యంలో పలమనేరుకు మంచి పేరును తీసుకొద్దామని ఆయన కోరారు. మున్సిపల్ పరిధిలో సమస్యలు ఏదైనా ఉన్న వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి చెత్త సేకరణ విషయంలో సహకరించి తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు సిబ్బంది ఉన్నారు.

### ప్రజా సేవకు ప్రతిరూపమే మా పెద్దాయన

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### గోటూరి మురళీమోహన్ రెడ్డి



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి అశేష జన్నవాహిని మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పులిచెర్ల మండలం పులిచెర్ల నాలుగు రోడ్ల కూడలి లో శనివారం మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ గోటూరి మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవకు ప్రతిరూపంగా నిలువెత్తు నిదర్శనం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే మా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని అన్నారు. మా బలం, మా ధైర్యం పోరాటాలకు ప్రతిరూపం స్ఫూర్తి మా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. విశేష జనవాహిని మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కోసం నిత్య శ్రామికుడు అనితర సాధ్యుడు తనదైన వ్యూహాలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల రాజకీయ చతురతుడు మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మురావత్ భాషా, ఎన్.ఎస్ రెడ్డి ప్రకాష్, సంపంగుల వెంకటరమణ, రాయల్ మోహన్, షాకత్, మునస్వామి, రామ్ కుమార్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మునీశ్వర, తులసమ్మ, ఆనంద రెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి, నాగయ్య, రమణ, చీమలమర్రి గురుస్వామి, ప్రభాకర్, చిన్ని, కలాం, దినకర్ రెడ్డి, రాజా ,మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,మస్తాన్,రామ్మూర్తి యాదవ్, వాసుదేవ రెడ్డి, మునస్వామి, రాజమూర్తి, కేశవులు నాయుడు, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, సాదిక్, శివ, మునిరత్నం, ఖాదరవల్లి, రమణారెడ్డి, మధు, జయచంద్ర, కొండారెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజారెడ్డి, షఫీ ,జాబీ, ముజీబ్, ఇలియాజ్, అజంతుల్లా, శేఖర్, హరి, ఆదినారాయణ, ఆరిఫ్, నాగేంద్ర, విష్ణువర్ధన్, వెంకటేష్, కృష్ణమూర్తి, రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, నారాయణ, శ్రీధర్, చలపతి రెడ్డి, శంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, సుబ్రమణ్యం, బారేశా, మస్తాన్, ఖలీల్, రాజేంద్ర, ప్రసాద్, కృష్ణయ్య, నారాయణ, శ్రీధర్, చలపతి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభిమానులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కురప్పల్లి వంతెనకు మరమ్మతులు చేపట్టండి

### ఎమ్మెల్యేకు పంచాయతీవాసుల వినతి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 11:**
పలమనేరు మండలం మొరం పంచాయతీ పరిధిలోని కురప్పల్లి వంతెన ప్రస్తుత వర్షాలకు దెబ్బతిని ప్రమాద కరంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వెంటనే మరమ్మతు పనులు చేయించాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డికి పంచాయతీ వాసులు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటముని రెడ్డి, చంద్రశేఖర్, విశ్వ నాథ రెడ్డి,పూర్ణ చంద్ర, అమరనాథ, కవీంద్ర నాయుడు, జగదీష్, జయప్ప, వెంకటరమణ తదితరులున్నారు.

### ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్‌ని

## కలసిన టిడిపి నాయకులు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్‌ని దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. చవట గుంట పిఎసిఎస్ ప్రెసి డెంట్ బోడిరెడ్డి, సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హరీష్ యాదవ్, బుచ్చిరెడ్డి కండిగ రిజర్వాయర్ చైర్మన్ కామసాని దామోదర్ రెడ్డి, ఆలమడుగు సర్పంచ్ నవనీతమ్మ, కుమారుడు కామసాని దామోదర్ రెడ్డి, వెదురు కుప్పం తెలుగు యువత అధ్యక్షులు గుర్రం బాలకృష్ణారెడ్డి, ఇతరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

### ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో

# మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
ప్రజారోగ్య పరిరక్షణ కోసం అందరికీ వైద్యం.. అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు అనే నినాదంతో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభిం చింది.ఎన్డీఏ సర్కార్ పిలుపుమేరకు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్, ఎలిం మెడికాన్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహణలో జరిగిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో 9 మంది ఎముకలకు సంబంధించిన వైద్య నిపుణులు, 11 మంది నరాలకు సంబంధించిన వైద్యులు, 33 మంది ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు,39 మంది గైనకాలజిస్ట్‌లు, 38 మంది కంటికి సంబంధించిన వైద్యులు, 55మంది జనరల్ మెడిసిన్ వైద్యులు, 64 మంది గుండె సంబంధిత వైద్యులు, 65 ఈసీజీ సంబంధిత పరీక్షలు నిర్వహించే వైద్యులు, అల్ట్రా సౌండ్ పరీక్షలునిర్వహించే వైద్యులు పాల్గొని, చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సుమారు 3వేల మందిపైగా వచ్చిన ప్రజలకు వైద్యసేవలు అందించి, వారి మన్ననలను అందుకున్నారు. 37 వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సమిష్టి కృషితో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం సక్సెస్ సాధించడంతో ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జ్ఞాపికలను అందించి,అభినందనలు తెలియజేసారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా జిల్లా కేంద్రమైన చిత్తూరు వేదికగా క్యాన్సర్ వైద్యశిబిరాన్ని కూడా నిర్వహించి, క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఆ వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టనున్నట్లు చిత్తూ రు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే ఎ.యస్.మనోహర్,డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీ సీఈవో రవికుమార్, డీఎంహెచ్వో సుధారాణి, డిసిహెచ్ పద్మాంజలి, మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### యర్రగుంటపల్లిలో ఘనంగా

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 11:**
అన్నమయ్యజిల్లా పీలేరు మాజీమంత్రి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా పీలేరు మండలం యర్రగుంట పల్లి పంచాయతీ సర్పంచ్ నీరజా చంద్రారెడ్డి, ఎంపిటిసి అమరనాథ రెడ్డి,ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి కంభం సతీష్‌రెడ్డి విచ్చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీసింగిల్ విండో చైర్మన్ నారే వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ బాలం నరేంద్ర రెడ్డి, హరిత కంభం భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కిరణ్ రెడ్డి, చీకటిపల్లి రమణ, వినోద్ గౌడ్, కాకులారం భాస్కర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, మల్లిఖార్జున, ఎ.సురేంద్ర, అరుణ, రాజేశ్వరి, సపూర, సురేష్, అశోక్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో

## ప్రధానమంత్రి చేత శంకుస్థాపన కార్యక్రమం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
కుప్పం నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ లోని కుప్పంప్రాంతం వద్ద శ్రీజమహిళా పాల ఉత్పత్తిసంస్థ ఇంటిగ్రేటెడ్ డెయిరీ, పశువుల దాణా ప్లాంట్‌కు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మహిళా పాల ఉత్పత్తిదారులు ఉత్సా హంగా వీక్షించారు. ఈ కార్యక్రమం వీక్షణ కోసం ఏరియా ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి, పిఐబి అధికారి నాగభూషణ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. యాదమరిమండలం పరిసర ప్రాంతాల మహిళా రైతులు పెద్ద సంఖ్యలో హాజరైకార్యక్రమాన్ని వీక్షించారు. మహిళా రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీజ సంస్థ ద్వారా వారికి లభిస్తున్న ప్రయోజనాలను, భవిష్యత్‌లో ఈ కొత్త డెయిరీ, ఫీడ్ ప్లాంట్ మరింత ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థలో సూపర్వైజర్లు, సతీష్, విశ్వనాథ, రమేష్, లీలప్రసాద్ వెటర్నరీ అసిస్టెంట్ దామోదర్, పాలమిత్రలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

### సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్ స్టాల్‌ను సందర్శించిన

## మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఎన్ ఉదయ్ కుమార్

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 11:**



కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన స్టాల్‌ను సందర్శించిన మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఎన్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టి వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ రైతులకు ఒక సూపర్ గిఫ్ట్‌ల నిలిచింది. పీఎం కిసాన్ సమాన్ నిధి నీటి వనరుల అభివృద్ధి, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం ఎరువుల సబ్సిడీ పెంపు వంటి నిర్ణయాలపై రైతులజీవితంలో వెలుగు నింపాయి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే ఈ స్టాల్ లో ఆఫర్లను సేవలను అభినందించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంజార్లపల్లి సర్పంచ్ జని, క్లస్టర్ ఇంచార్జ్‌లు రాజేంద్ర, నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ చంద్రకళ, మాజీ క్లస్టర్ ఇంచా ర్జ్ చంద్ర, ఆర్ఎస్ మనీ, లోలేష్, కెనమాకనపల్లి సర్పంచ్ అభ్యర్థి శివ, రమ్యనవీన్,ఆర్ఎస్ శివ, మరియు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ పిఇ ఎస్ వారిచే

## ఉచిత కంటి వైద్య శిబిరం




**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 11:**
కుప్పం పట్టణంలోని పిఇఎస్, అర్బన్ హాస్పిటల్‌లో ఉచిత కంటి, డయాబెటిక్ శిబిరం దిగ్విజయంగా జరిగింది. ఈ శిభిరానికి 100 మందికి పైగా హాజరు అయ్యారు. వారిలో 16 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ వృద్ధాప్యం, పౌష్టిక ఆహారలోపం, అధిక సమయం మొబైల్ వాడటం వల్ల కంటి చూపు లోపించిన వారికి అదేవిధంగా డయాబెటిక్తో బాధపడుతున్న వారికి వైద్యం చేయించాలనే సదుద్దేశంతో ప్రతి నెల రెండవ శనివారం పిఇఎస్ అర్బన్ సెంటర్‌లో క్యాంపు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అందులో భాగంగా శనివారం రోజు కూడా పిఇఎస్ వారి సహకారంతో శిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు మరియు మందులు అందించారు.కుప్పం ప్రాంత ప్రజల మంచిని కోరుతూ ప్రతి నెల రెండవ శనివారం వైద్య సేవలు అందించా లానే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కుప్పం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్య కుప్పంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అవుట్ పేషెంట్, సిఫార్సు చేయబడ్డ రోగులకు లయన్ సతీష్,లక్ష్మి నారాయణ హొటల్ చే బోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, జయరాం నాయుడు, డా.కృష్ణమూర్తి, డా.వరదరాజులు పిఇఎస్ ఆసుపత్రి పీ ఆర్వో లు వెంకటేష్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### తొలి రోజు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

## హిందూపురం సమస్యల పరిష్కారానికి కృషి.



**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 11:**
హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ మూడు రోజుల పర్యటనలో హిందూపురంలో పలు సమస్యల పరిష్కారానికి శనివారం తొలి అడుగు వేశారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టరు, డాక్టర్లతో కలసి సమీక్షా చేశారు. తదుపరి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏపిఐఐసీ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సమా వేశంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మరియు రెవిన్యూ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికీ కృషి చేస్తున్నామని తెలిపారు. కరోనా సమయంలో వైద్యులు ప్రజల ఆరోగ్యానికి తోడ్పాటు అందించారని పేర్కొన్నారు.ఈ రోజు జరిగిన సమావేశంలో డాక్టర్లను ఉత్తేజపరిచి ప్రభుత్వ ఆసుపత్రి పునర్ వైభవానికి కృషి చేస్తామని చెప్పారు. హిందూపురం నియోజకవర్గం అభివృద్ధిలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి దృష్టి సారించడం జరుగుతూ ఉందన్నారు. ఈ నియోజకవర్గానికి పలు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయమని తెలిపారు. రైతులు తమ భూమిని కోల్పోవడం జరిగినప్పటికీ వీలైనంత అధిక మొత్తంలో నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు గురుస్కాన్ ఆసుపత్రి ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆస్పత్రిలో వైద్యులు సిబ్బంది కొరతను పెంచుతామని తెలిపారు. హిందూపురం ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులకు సరుగైన ధరను ఇప్పుడైతే జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక 12 న ఆదివారం 9 గం. నియోజక వర్గం పరిదిలో చిలమత్తూరు పంచాయతీ తుమ్మలకుంటలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేయనున్నారు. తదుపరి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో మున్సిపాలిటీ అభివృద్ధి గురించి సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. తదనంతరం ఎమ్మెల్యే నివాసం వద్ద 69 మందికి రూ.45 లక్షల సియం ఆర్ యఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. 13న సోమవారం 9 గం.లకు హిందూపురం మండలం కిరికేర పంచాయతీ బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.64 లక్షలతో నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభం చేస్తారు. ఆ తర్వాత యన్.ఆర్.ఇ.జి. యస్. నిధులు ఒక కోటి రూపాయలతో బసవనపల్లి నుండి భరత్ నగర్ వరకు వేసిన బిటి రహదారి ప్రారంభోత్సవం చేయనున్నారు. ఆ వెంటనే హిందూపురం పట్టణం రహమాత్ పురంలో వున్న కస్తూరిబా పాఠశాలలో రూ.ఒక కోటి 20 లక్షలతో నిర్మించే అదనపు భవనం నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. అనంతరం పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ తగ్గింపు చిన్న మార్కెట్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జరిగే ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, యం ఆర్. ఓ. వెంకటేష్, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు తది తరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143